


సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

నిజామాబాద్
కామారెడ్డి

బుధవారం 10 డిసెంబర్ 2025 6 పేజీలు




# అభ్యర్థుల పోటాపోటీ ప్రచారం

# పల్లెల్లో వేడెక్కిన రాజకీయం

- తారా స్థాయికి చేరిన ప్రచారం
- ఒకరికి మించి మరొకరు ఖర్చుకు వెనుకడుగు వేసేదేలే
- సోషల్ మీడియాలో విస్తృత ప్రచారం






**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

సర్పంచ్ ఎన్నికలు సమీపిస్తున్న వేళ కామారెడ్డి జిల్లాలోని ఆయా మండలాలలో రాజకీయ వేడి మరింత పెరిగింది. తగ్గేదేలే అన్నట్టుగా అభ్యర్థుల ప్రచారాన్ని తారాస్థాయికి తీసుకెళ్లి ఓటర్లను ఆకర్షించేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నారు. ఉదయం నుంచి రాత్రి వరకు సర్పంచ్ వార్డ్ మెంబర్ అభ్యర్థులు గల్లీ గల్లీలో ప్రచారాన్ని హెూరెత్తించారు. నేటితో మొదటి విడత ప్రచారానికి తెర పడినట్లే. వాడల్లో తిరుగుతూ ఓటర్ దేవుళ్లను ప్రసన్నం చేసుకుని పనిలో బిజీగా ఉన్నారు. ఒక్కసారి అవకాశం ఇవ్వండి గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందామంటూ తమ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరుతున్నారు. పల్లెల్లో ప్రతి వీధి ప్రచార హెూరాహెూరితో కిక్కిరిసిపోయి అభ్యర్థులు ఒకరిని మించి మరొకరు తమ బలంను చాటుకునేందుకు ప్రయత్నం చేస్తున్నారు. 2లో

## పోలింగ్ విధులను పారదర్శకంగా నిర్వహించాలి

- కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి

**సూర్య నిజామాబాద్,జిల్లా ప్రతినిధి**

పోలింగ్ విధులను పారదర్శకంగా, సమర్ధవంతంగా నిర్వహించాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సూచించారు.



రెండవ విడతగా గ్రామ పంచాయతీ ఎన్నికల విధులలో పాల్గొనే ప్రిసైడింగ్ ఆఫీసర్లకు శనివారం నిజామాబాద్ మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో శిక్షణ తరగతులు నిర్వహించారు. శిక్షణ తరగతులను సందర్శించిన సందర్భంగా కలెక్టర్ పోలింగ్ విధులను నిర్వహించే క్రమంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి స్పష్టమైన అవగాహన ఏర్పర్చుకోవాలని, ఎన్నికల నిర్వహణలో ఏ చిన్న తప్పిదానికి సైతం ఆస్కారం కల్పించకూడదని అన్నారు. ఓటరు జాబితాను పక్కాగా పరిశీలించుకోవాలని, ఆ జాబితాకు (మిగతా 2లో)

## పంచాయతీ ఎన్నికల కొరకు సర్వం సిద్ధం

- కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు 10 మండలాల్లో నిషేధాజ్ఞలు
- ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ ఆశీష్ సంఘ్వాన్



**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లాలో ఈనెల 11 న జరగనున్న తొలి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా, ఎన్నికల ప్రచారంపై అధికారులు కీలక ఆదేశాలు జారీ చేశారు. తొలి విడత ఎన్నికలు జరిగే 10 మండలాల పరిధిలో నేటి సాయంత్రం 5:00 గంటల వరకు మాత్రమే అభ్యర్థులు తమ ప్రచారాన్ని ముగించాలని స్పష్టం చేశారు. ఆ తర్వాత బహిరంగ ప్రచారానికి (మిగతా 2లో)

## గడ్డపార గ్యాంగ్ దొంగల అరెస్ట్ రిమాండ్....

- దొంగిలించిన బంగారం వెండి నగలు భారీగా స్వాధీనం
- వాహన తనిఖీల్లో గ్యాంగ్ పై కామారెడ్డి పోలీసుల పట్టు
- చాకచక్యమైన ఆపరేషన్ - జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లాలో నేరాలకు పాల్పడుతున్నటువంటి ఐదుగురు నేరస్తులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర తెలిపారు. ఈ మేరకు జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్పీ వివరాలను వెల్లడించారు. సంఘటన వివరాలు ఈనెల 2న ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు గడ్డపారతో ఇంటి తాళాలు పగలగొట్టి ఇంటిలోని బీరువా నుండి బంగారం వెండి నగలు దొంగలించారని చిట్యాల గ్రామం తడవాయి (మిగతా 2లో)



## అభ్యర్థుల పోటా పోటీ ప్రచారం

# పల్లెల్లో వేడెక్కిన రాజకీయం

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కరుచుకో వెనకడుగు వేయకుండా వాహన ర్యాలీలు మీటింగ్లు ఇంటింటి ప్రచారం ఎన్నికల రంగు దాచుకుంటుంది. ఒక సోషల్ మీడియాలో అయితే ప్రచారం ఎన్నికల రంగు దాచుకుంటుంది సోషల్ మీడియాలో అయితే ప్రచారం మరింత చురుకుగా సాగుతుంది వీడియోలు తమ గురుతుల పోస్టర్లతో ప్రమోషన్ రీల్స్ తో అభ్యర్థుల తమవైపు ప్రజల దృష్టిని ఆకర్షించాలని ఒకరిని మించి మరొకరు బిజీబిజీగా ఉన్నారు యువత సోషల్ మీడియా టీములుగా మారి రోజంతా ప్రచారం కంటెంట్ ను వైరల్ గా చేస్తున్నారు మండలంలోని ప్రధాన గ్రామాల్లో వేడెక్కిన రాజకీయ సమరంతో గ్రామీణులు ఉత్కంఠ గా చూడగా ఎవరు ముందంజలో నిలుస్తారు అన్న చర్చలు పలు గ్రామాలలో ఆయా వాడవాడలో తీవ్రస్థాయిలో చర్చించుకుంటున్నారు. ఒకవైపు అభ్యర్థులు ఒకవైపు అభ్యర్థులు అభ్యర్థులు ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు వివిధ రకాల ఎత్తుగడలను విందు భోజనాలను తేనేటి విందులను ఏర్పాటు చేసి ఓటర్లను ఆకర్షించుకునే ప్రయత్నంలో తీవ్రస్థాయికి చేరుకుంది మంగళవారంతో ప్రచారం ముగియడంతో బుధవారం మరింత తీవ్ర స్థాయిలో కుల సంఘాలతో తీవ్ర చర్చలు జరుపుతూ ఓటర్లను ప్రసన్నం చేసుకునే ప్రయత్నాలలో ఆయా గ్రామాల అభ్యర్థులు తలమునకలై ఉన్నారు. ఏది ఏమైనా అభ్యర్థుల భవితవ్యం తేలేది ఈ నెల 11న ఓటింగ్ అని అనంతరం అదే రోజు అభ్యర్థుల భవితవ్యం తేలేది. ఒకవైపు అధికారులు ఎన్నికల ఏర్పాట్లకు చురుకుగా అధికారులను అప్రమత్తం చేస్తూ పోలీసుల కవాతులతో గ్రామాలలో శాంతియుత వాతావరణం లో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు విస్తృతంగా ఏర్పాట్లను చేస్తున్నారు. ఈ మేరకే జిల్లా ఎన్నికల అధికారులు మైక్రో అబ్జర్వర్లను ఏర్పాటు చేసి ఆయా పోలింగ్ బూత్లలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఇటు అధికారులు అటు పోలీసులు విస్తృతస్థాయిలో ఏర్పాటు చేసుకొని బందోబస్తుతో శాంతియుత వాతావరణంలో గ్రామ పంచాయతీ ఎన్నికలు జరగాలని సంకల్పంతో ఎన్నికల సంఘం విస్తృత అధికారాలను అధికారులకు ఇచ్చి ఈ ఎన్నికలు జరపనున్నాయి. మొదటి విడత ఎన్నికలు ప్రశాంతంగా జరగాలని ఆలోచనలు అధికారులు తల మునుకలై పనిచేస్తున్నారు. నేను వెంటనే ఈనెల 14 17 తేదీలలో రెండవ విడత మూడవ విడత ఎన్నికలు కూడా అదే స్థాయిలో జరగాలని ఆలోచనలు అధికారులు ఏర్పాటు చేసుకుంటున్నారు. ఈ విడతల్లో ఎన్నికలు పూర్తి చేసేందుకే ఎన్నికల సంఘం ప్రత్యేక కసరత్తును చేసింది.

# గడ్డపార గ్యాంగ్ దొంగల అరెస్ట్ రిమాండ్...

***(మొదటి పేజి తరువాయి)***

మండలానికి చెందిన మాసుల శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని విచారణ చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ఆదేశాల మేరకే డిఎస్పీ శ్రీనివాస్ రావు పర్యవేక్షణలో సదాశివ నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సంతోష్ తాడ్వాయి గాంధారి ఎస్ఐలతో మూడు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా నేర స్థలంలో దొరికిన ఆధారాలతో నిందితులు వచ్చి వెళ్లిన మార్గాల్లో గల సీసీటీవీ కేంద్రాలను పరిశీలించగా వారు నేరం చేయడానికి వాడిన టూ వీలర్ రిజిస్ట్రేషన్ నెంబర్ లభించింది దీనిని కొంత ఆధారంగా చేసుకుని విచారణ చేస్తూ నేరస్తులు మళ్లీ నేరం చేసేందుకు వచ్చే అవకాశం ఉంటుందని తడవ ఎస్సై తన సిబ్బందితో కలిసి వాహన తనిఖీలు చేస్తుండగా గడ్డపార ఐదుగురు నిందితులను పట్టుకున్నారు. ఈ గ్యాంగ్ గత నాలుగు నెలలుగా తడ్వాయి గాంధారి లింగంపేట్ రాజంపేట బాన్సువాడ పరిధిలో కలిపి మొత్తం 9 ఇండ్లలో తాళాలు పగలగొట్టి దొంగతనాలు చేసినట్లు విచారణలను తెలిసింది ఈ గ్యాంగ్ ప్రధానంగా పగలు రాత్రి సమయాల్లో లాక్ చేసిన ఇళ్లను గుర్తించి గడ్డపార ఇనుపరాట్లతో తలుపులు లాక్స్ బెడ్ రూమ్ అలవారీ రిలాక్స్ పగలగొట్టి బంగారం వెండి నగలు నగదు దొంగతనం చేసేవారు అన్నారు నిందితులు దొంగిలించిన నగలను కొంతమంది అక్రమ గోల్డ్ కొనుగోలుదారులకు విక్రయించినట్లు కూడా ఒప్పుకున్నారు అరెస్టు చేసిన నిందితులు బన్సీ జ్యోతిరాజ్, అంకుష్ ప్రేమ్ సింగ్, భామన్ మహేందర్,హిరాలాల్ నుణావత్ గణేష్ లు వారి నుండి 11 తులాల బంగారం 22 తులాల వెండి నగలు ఒక బైక్ ఐదు మొబైల్ ఫోన్లు,నగదు 8,500/- ఉన్నాయి. దర్యాప్తులో భాగంగా నిందితులను పట్టుకున్న నగర సర్కిల్ ఇన్స్పెక్టర్ సంతోష్, తాడ్వాయి ఎస్సై నరేష్ గాంధారి ఎస్సై ఆంజనేయులు క్రైమ్ సిబ్బంది సాయిబాబా, రవి, సంజీవ్, వసంత్, పెట్రోలింగ్ టీం లను జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర అభినందించారు.

# పంచాయతీ ఎన్నికల కొరకు సర్వం సిద్ధం

***(మొదటి పేజి తరువాయి)***

అనుమతి ఉండదని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు.గ్రామ పంచాయతీ ఎన్నికల దశలు I, II & III -ఎన్నికల ప్రచార ముగింపు సమయాల ప్రకటన రాష్ట్ర గ్రామ పంచాయతీ ఎన్నికల దశలు-I, II మరియు III లకు సంబంధించి ఎన్నికల ప్రచారం ముగిసే తేదీలు, సమయాలు క్రింది విధంగానిర్ణయించబడినవి 1.దశ Iఎన్నికల ప్రచారం2025 డిసెంబర్ 9న సాయంత్రం 5.00 గంటలకు ముగియవలసి ఉంటుంది. 2.దశ IIఎన్నికల ప్రచారం డిసెంబర్ 12.2025 సాయంత్రం 5.00 గంటలకు ముగియవ లసి ఉంటుంది.3.దశ IIIఎన్నికల ప్రచా రం డిసెంబర్ 15,2025 సాయంత్రం 5.00 గంటలకు ముగియ వలసి ఉం టుంది. పోలింగ్ తేదీలకు 48 గంటల ముందు అమల్లోకి వచ్చే 'నిశ్శబ్ద కాలంనిబంధనల ప్రకారం, పై తేదీల తర్వాత ఎటువంటి ఎ విధమైన ప్రచార కార్యక్రమాలు నిర్వహించరాదు. ఉల్లంఘన జరిగిన పక్షంలో ఎన్నికల నియమావళి ప్రకారం చర్యలు తీసుకోబడును. నిషేధాజ్ఞల అమలు ఎన్నికల సజావుగా నిర్వహణ కోసం ఇప్పటికే 10 మండలాల్లో నిషేధాజ్ఞలు మంగళవారం మంగళవారం సాయంత్రం 5 గంటల నుండి (Sec 163 BNSS) అమలులోకి వస్తాయి. ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది గుమిగూడటం నిషేధం. మద్యం దుకాణాలు బంద్ మంగ ళవారం సాయంత్రం 5 గంటల నుంచి పోలింగ్ మరియు ఓట్ల లెక్కింపు ముగిసే వరకు ఈ ప్రాంతాలలో అన్ని మద్యం దుకా ణాలను మూసివేయాలని అధికారులు ఆదేశిం చారు.పోలింగ్ వివరాలు పోలింగ్ డిసెంబర్ 11వ తేదీ, గురువారం ఉదయం 7:00 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 గంటల వరకు నిర్వహించబడుతుంది.ఓట్ల లెక్కింపు పోలింగ్ ముగిసిన అనంతరం, అదే రోజు డిసెంబర్ 11న సాయంత్రం ఓట్ల లెక్కింపు ఫలితాల వెల్లడి జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు.



## కలెక్టర్ కార్యాలయంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించిన అధికారులు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లా కలెక్టరేట్ లో తెలంగాణ తల్లి విగ్రహాన్ని మంగళవారం ఆర్ అండ్ బి అధికారులు ఆవిష్కరించారు. రాష్ట్ర ప్రభుత్వాదేశాల మేరకే ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ విగ్రహం మొత్తం 12 అడుగుల ఎత్తులో విగ్రహం, బేస్మెంట్ 4 అడుగులు, విగ్రహం కింద ఉండే 2 అడుగుల పీఠం తో కలిపి మొత్తం 18 అడుగుల ఎత్తు కలిగిన తెలంగాణ తల్లి విగ్రహం ఆవిష్కరించిన ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## పోలింగ్ విధులను పారదర్శకంగా నిర్వహించాలి

***(మొదటి పేజి తరువాయి)***

అనుగుణంగా ఓటింగ్ ప్రక్రియను నిర్వహించాలని సూచించారు. సమయ పాలనను పాటిస్తూ, సకాలంలో డిస్ట్రిబ్యూషన్ సెంటర్లకు చేరుకుని, పోలింగ్ మెటీరియల్ ను తీసుకోవాలని అన్నారు. చెక్ లిస్టుకు అనుగుణంగా బ్యాలెట్ పత్రాలు, ఇతర సామాగ్రి ఉందా లేదా అన్నది క్షుణ్ణంగా పరిశీలిం చుకోవాలని, అనంతరం డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుండి పోలింగ్ స్టేషన్ కు చేరుకొని ఓటింగ్ నిర్వహణ ఏర్పాట్లను చక్కబెట్టుకోవాలని కలెక్టర్ సూచించారు. సీటింగ్ అరేంజ్ మెంట్, సీక్రెట్ ఓటింగ్ కంపార్ట్మెంట్ వంటి వాటిని నిబంధనలకు అనుగుణంగా ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. ఓటింగ్ విషయంలో నూటికి నూరు శాతం గోప్యత అమలు జరిగేలా చూడాలన్నారు. ఓటరు ఐ.డీ, ఆధార్ కార్డులే కాకుండా ఎన్నికల సంఘం నిర్దేశించిన 18 రకాల గుర్తింపు కార్డులలో ఏదైనా ఒక దానిని చూపించి ఓటరు ఓటు వేయవచ్చని తెలిపారు. పోలింగ్ కేంద్రానికి వచ్చి బ్యాలెట్ పత్రం పొందిన ఓటరు తప్పనిసరిగా ఆ పత్రాన్ని బ్యాలెట్ బాక్సులో వేసి ఓటు హక్కు వినియోగించుకునేలా నిశిత పరిశీలన చేయాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ ఒక్క బ్యాలెట్ పత్రం కూడా బయటకు వెళ్లకూడదని కలెక్టర్ జాగ్రత్తలు సూచించారు. టెండర్ ఓటుకు ఆస్కారం లేకుండా పక్కాగా పరిశీలన జరపాలని సూచించారు. స్టేజ్-2 అధికారులు మినహా మిగతా మరెవరి వద్ద కూడా సెల్ ఫోన్లు ఉండకూడదని, పోలింగ్ కేంద్రం బయట సెల్ ఫోన్లను తీసుకుని భద్రపర్చేలా కౌంటర్ ఏర్పాటు చేయించాలని అన్నారు. అనుమతి ఉన్న వారిని మాత్రమే పోలింగ్ కేంద్రాల లోపలికి వెళ్లేందుకు అనుమతించాలని అన్నారు. ఎన్నికల సంఘం రూపొందించిన హ్యాండ్బుక్ను ప్రతీ పీఓ క్షుణ్ణంగా చదివి స్పష్టమైన అవగాహన ఏర్పరచుకోవాలని, పోలింగ్ విధుల సందర్భంగా అన్ని నిబంధనలను పక్కాగా అమలయ్యేలా చూడాలన్నారు. ఎన్నికల కమిషన్ నిర్దేశించిన నిబంధనలను యధాతథంగా అమలు చేయాలే తప్ప, సొంత నిర్ణయాలకు తావు కల్పించకూడదని హితవు పలికారు. ఎన్నికల విధులలో అనవసర పొరపాట్లకు ఆస్కారం కల్పిస్తే ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియలు సాఫీగా జరిగి గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, సజావుగా పూర్తయ్యేలా సమర్ధవంతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. ప్రతి అంశాన్ని నిశితంగా పరిశీలిస్తూ కట్టుదిట్టమైన పర్యవేక్షణ జరపాలని పీ.ఓలకు సూచించారు. కాగా, పోలింగ్ శాతం, ఓట్ల లెక్కింపు వివరాల ప్రకటనలో తొందరపాటు ప్రదర్శించకూడదని, పక్కాగా నిర్ధారణ చేసుకున్న తరువాతనే ఓటింగ్ శాతాన్ని, కౌంటింగ్ వివరాలను వెల్లడించాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల వద్ద హెల్ప్ డెస్క్ లు నెలకొల్పి ఓటర్లకు సహాయపడేలా బీ.ఎల్.ఓలను అందుబాటులో ఉంచాలన్నారు. ఎలాంటి సందేహాలు ఉన్నా, ముందుగానే నివృత్తి చేసుకోవాలని సూచించారు. పోలింగ్ కేంద్రాలలో ఓటు వేసేందుకు వచ్చే ఓటర్లను ఎవరు కూడా ప్రలోభాలకు గురి చేయకుండా చూడాలన్నారు. ఇదిలాఉండగా, డిచ్పల్లి మండల కేంద్రంలో పీ.ఓలకు ఏర్పాటు చేసిన శిక్షణ తరగతుల్లో ఎన్నికల సాధారణ పరిశీలకులు జీ.వీ.శ్యాంప్రసాద్ లాల్ పాల్గొని సూచనలు చేశారు. శిక్షణ తరగతుల్లో స్థానిక అధికారులు, స్టేజ్ -2 రిటర్నింగ్ అధికారులు, పాల్గొన్నారు..







## వేల్పూర్ మండలంలో నాలుగు స్థానాలు ఏకగ్రీవం

**సూర్య వేల్పూర్**

వేల్పూర్ మండలంలోని మొత్తం 18 స్థానాలకు సర్పంచ్ నామినేషన్లు వేయగా అందులో నుండి నాలుగు గ్రామాల సర్పంచ్ స్థానాల తో పాటు వార్డ్ మెంబర్లు కూడా ఏకగ్రీవం అయ్యాయి అందులో అంక్సాపూర్, జాన్కంపేట్, హనుమాన్ నగర్ కొత్తపల్లి, గ్రామపంచాయతీలు ఏకగ్రీవం అయ్యాయి అంక్సాపూర్ గ్రామ సర్పంచ్ గా తీట్ల శ్రీనివాస్, కొత్తపల్లి గ్రామ సర్పంచ్ గ నూతుల విజయ, జాన్కంపేట్ సర్పంచ్ గా కొలిప్యాక సంతోష్ లు హనుమాన్ నగర్ సర్పంచ్ గాఅల్లేపు నడిపి మల్లయ్యా మొత్తం నాలుగు స్థానాలు ఏకగ్రీవం అయ్యాయి. అలాగే నాలుగు గ్రామాల్లోని వాడు మెంబర్లు సైతం ఏకగ్రీవం అయ్యాయి. మిగతా 14 స్థానాలలో ఎన్నికలు అనివార్యమయ్యాయి. 14 స్థానాల సర్పంచ్ అభ్యర్థుల పోటీదారులు ప్రచారాన్ని ప్రారంభించారు గుర్తులను కేటాయించడంతో తమకు ఓట్లు వేసి గెలిపించాలని గెలుపు దిశగా ప్రయాణం చేస్తున్నారు.

# గ్రామపంచాయతీ ఎన్నికలు మొదటి విడత నిర్వహణ

**- పోలీస్ అధికారులతో పోలీస్ కమిషనర్ సమీక్ష సమావేశం**

**-ప్రజలు శాంతియుత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించే విధంగా ఏర్పాట్లు చేయాలని ఆదేశాలు**

**సూర్య బోధన్**




గ్రామపంచాయతీ ఎన్నికలు మొదటి విడత నిర్వహణలో భాగంగా బోధన్ డివిజన్ పోలీస్ అధికారులతో పోలీస్ కమిషనర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రజలు శాంతియుత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించే విధంగా ఏర్పాట్లు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మొదటి విడత ఎన్నికలు బోధన్ డివిజన్ పరిదిలో జరగనున్న నేపథ్యంలో బందోబస్తు ఏర్పాట్లను మంగళవారం నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చ్కెతన్య, బోధన్ సర్కిల్ కార్యాలయంలో సంబంధిత పోలీసు అధికారు లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఎన్నికల నియమావళిని తూ.చా తప్పకుండా పాటించాలని తెలియజేశారు. ప్రధానంగా బోధన్ డివిజన్ పరిధిలో గల సమస్యాత్మకమైన, అతిసమస్యత్మకమైనటువంటి పోలింగ్ స్టేషను గుర్తించి పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ప్రతీ పోలింగ్ కేంద్రానికి నిర్దిష్ట దూరంలో మార్కింగ్ చేయించి, ప్రచారం, గుర్తులను ప్రదర్శించడం నివారించాలని అన్నారు. అవసరాన్ని బట్టి స్ట్రైకింగ్ ఫోర్స్ సేవలను వినియోగించుకొని గుంపులను చెదర గొట్టాలని అన్నారు. ఎన్నికలను ప్రభావితం చేసే డబ్బు, మద్యం, మరే ఇతరములు అక్రమ రవాణా జరగడానికి విలులేకుండా అంతర్ రాష్ట్ర, అంతర్ జిల్లా సరిహద్దు చెక్ పోస్ట్లను పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. విలేజ్ పోలీసు అధికారులు ఆయా గ్రామలపై నిఘా ఉంచి, ముందస్తు సమాచారాన్ని సేకరించి, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు కృషి చేయాలని అధికారులకు తెలిపారు.ఎన్నికల రోజు సిబ్బంది తెల్లవారుజామునే తమకు కేటాయించి నటువంటి పోలింగ్ బూతు యందు సక్రమమైన విధులు నిర్వహించాలని, ఎన్నికల తర్వాత ఓట్ల లెక్కింపు కార్యక్రమం మొత్తము పూర్తి అయ్యేవ రకు ఎవరు ఎలాంటి ప్రలోభాలకు గురి కావద్ద ని, ఎన్నికల నియమావళిని తూ.చా తప్పకుండా పాటించే విధంగా అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని విధినిర్వహణలో ఎలాంటి లోపాలు ఉన్న అట్టి సిబ్బందిపై తక్షణ చర్యలు తీసుకోవ డం జరుగుతుందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా బోధన్ ఏ.సి.పి శ్రీనివాస్, బోధన్ రూరల్ సీ.ఐ విజయబాబు, బోధన్ ఎస్హెచ్ఓ వెంకట్ నారా యణ, నిజామా బాద్ నార్త్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బి . శ్రీనివాస్, రుద్రూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కృష్ణ, బోధన్ రూరల్ ఎస్సై మచ్చేందర్ రెడ్డి , ఎడపల్లి ఎస్సై రమ, రెంజల్ ఎస్సై చంద్రమోహన్, కోటగిరి ఎస్సై సునిల్, వర్ని ఎస్సై ఎస్.రాజు, రుద్రూర్ ఎస్సై సాయన్న తదితరులు పాల్గొన్నారు.

## అనీమియా వ్యాధితో బాధపడుతున్న మహిళ కు సకాలంలో ఏ పాజిటివ్ రక్తం అందజేత

**- రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో అనీమియా వ్యాధితో బాధపడుతున్న సునీత (28) కు అత్యవసరంగా ఏ పాజిట ివ్ రక్తం అవసరం కావడం తో వారికి కావాల్సిన రక్తం రక్తనిధి కేంద్రాలలో లభించకపోవడంతో రెడ్ రాజంపేట్ మండల రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ ప్రసాద్ సహకారంతో రక్తాన్ని సకాలంలో అందజేయడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు, కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షులు జమీల్ హైమద్ లు తెలియజేశారు.ప్రస్తుతం రక్తనిధి కేంద్రాలలో రక్తనిల్వలు లేవని మాన వతా దృక్పథంతో రక్తదానానికి యువత ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు.రక్తదాత ప్రసాద్ కు అభినందనలు తెలియజేశారు.

## 3వార్డులో అభివృద్ధి కోసం అవకాశం ఇవ్వండి

**- కుంభాజీ నరేష్**

**సూర్య రాజంపేట**



రాజంపేట మండల కేంద్రంలోని 3వార్డు నుండి గ్యాస్ సిలిండర్ గుర్తు అభ్యర్థి కుంభాజీ నరేష్ ప్రజలను ఆశీర్వదించమని కోరారు. గత ఎన్నికల్లో తన సతీమణి విశాలపై ప్రజలు ఉంచిన నమ్మకంతో ఆమెను గెలిపించారనే విషయాన్ని గుర్తుచేసిన నరేష్, ఇదే విశ్వాసంతో మళ్లీ తమ సేవలను కొనసాగించే అవకాశం ఇవ్వాలని ప్రజలను అభ్యర్థించారు. 3వార్డు పరిధిలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇస్తూ, ఊరడమ్మ దేవస్థానం వద్ద ఎల్ఈడి లైట్లు, సీసీ కెమెరాలు, కల్వేట్లు, గడిలాబాయి మరమ్మతులకు కృషి చేస్తానని తెలిపారు. తన గత సేవా కార్యక్రమాలు ఈ ఎన్నికల్లో విజయం సాధించేలా చేస్తాయని నరేష్ విశ్వాసం వ్యక్తం చేశారు. వార్డులో ఇంకా పరిష్కారం కావాల్సిన సమస్యల ను ప్రజలు నమ్మి అవకాశం ఇస్తే మరిన్ని నిధులు తెచ్చి అభివృద్ధి చేస్తానని ఆయన చెప్పారు. డ్రైనేజీ, తాగునీరు, ఎల్ఈడి లైట్ల సమస్యలు లేకుండా కృషి చేస్తానని వెల్లడించారు. అభ్యర్థి కుంభాజీ నరేష్ ప్రజలను ఉద్దేశించి "మీ అమూల్యమైన ఓటును గ్యాస్ సిలిండర్ గుర్తుకు వేసి నాకు గెలుపునందించండి" అని కోరారు.

## రాష్ట్రంలో వర్క్ చేస్తున్న ఎన్ హెచ్ ఎం ఉద్యోగు లకు వెంటనే జీతాలు చెల్లించాలి

**సూర్య ఇందూర్**



రాష్ట్రం లో ఉద్యో గాలు చేస్తున్నా ఎన్ హెచ్ ఎం ఎంప్లా యిస్ కి గత మూడు నెల లు గా సక్రమంగా జీతాలు లేక పోవడం వల్ల కుటుం బ పోషణ అనేది దయనీయంగా మారిందని, దానివల్ల మనోవేదనకు గురై చాలా ఇబ్బంది పడుతున్నారు. ఎన్ హెచ్ ఎం ఎంప్లాయిస్ కి ఎన్నో విధాల సమస్యలు ఉన్నప్పటి కీ ఎలాంటి పరిష్కారం దొరక పోవడం వల్ల, జీతాలు కూడా సక్రమంగా లేకపోవడం వల్ల మా సమస్యలు పరిష్కరించాలని, ప్రభుత్వాధికారు లను అలాగే మంత్రు లను ఎన్నో సార్లు కలవడం జరిగినా దని, ఏలాంటి పరిష్కారం దొరక పోవడం వల్ల ఇప్పటి కే ఆన్ లైన్ సేవ లు అనేది బంద్ చేయడం జరిగినది. మేము ఇలాంటి కష్టం లో ఉన్నా కూడా ప్రజా ఆరోగ్యమే మా భాగ్యమని ఆశిస్తూ ప్రజ లకు అందించే సేవ లు మాత్రం ఆపివేయలేదు. దయ చేసి ఇప్పటి కైనా రాష్ట్రం.లో పనిచేస్తున్న ఎన్ హెచ్ ఎం ఎంప్లాయిస్ 17వేల పై చిలు కు అందరి కీ కూడా న్యాయ ం చేయాలని, మమ్మల్ని దృష్టి లో పెట్టు కోవాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వేడు కుంటున్నాము. తక్షణ మే మూడు నెలల జీతం పెండిం గ్, ఏరియర్స్ విడుదల చేయాలని కోరుకుంటు న్నాము.నిజామాబాద్ జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారిని బి.రాజశ్రీ కి వినతి పత్రం అందజేసి నరు. మా జీతాల పై న్యాయం దొరుకుతదని, ఆశ తో ఎదురు చూస్తున్న ఎన్ హెచ్ ఎం ఉద్యోగస్తులం.ఈ కార్యక్రమం లొ dpo విశాల రాణి,dao g. సందీప్ కుమార్, ddm గొల్ల నారాయణ, జూనియర్ అసిస్టెంట్ కట్ట. స్వప్న. Dee రాజన్న, నిరీష పాల్గొన్నారు..

## మల్లన్న కళ్యాణం

**సూర్య మోపాల్**

మోపాల్ మండల్ ముదక్ పల్లి లో గొల్ల సంఘం ఆధ్వర్యంలో మల్లన్న ఆలయ వార్సికోత్సవాన్ని పురస్కరించుకొని మల్లన్న కళ్యాణం నిర్వహిచారు. అంతకు ముందు బోనాలతో భక్తులు తరలివాచ్చి అగ్ని గుండం ప్రవేశం చేసారు. ఏఎంసీ ఛైర్మెన్ ముప్ప గంగారెడ్డి దంపతులు హాజరై పూజలు చేసారు. కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు దాసు, రాములు, శ్రీకాంత్, రవి చిన్న నర్సయ్య, పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ లో తెలంగాణ తల్లి అవతరణ ఉత్సవం

**-తెలంగాణ తల్లి విగ్రహం ఆవిష్కరణ**

**సూర్య నిజామాబాద్,జిల్లా ప్రతినిధి**




సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్)లో మంగ ళవారం తెలంగాణ తల్లి అవతరణ ఉత్సవాలు నిర్వహిం చారు. వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొని జయజయహే తెలంగాణ గీతాన్ని ఆలపించారు. ఈ సంద ర్భంగా కలెక్టరేట్ లలో నూతనంగా నెలకొల్పిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని రోడ్లు - భవనాల శాఖ కార్యనిర్వాహక అభియంత (ఎస్.ఈ) కె.సర్దార్ సింగ్ ఆవిష్కరించారు. రాష్ట్ర సచివాలయంలో ఏర్పాటు చేసిన నమూనాను అనుసరిస్తూ జిల్లాలలో కూడా తెలంగాణ సంస్కృతి, సంప్రదా యాలను ప్రతిబింబించే విధంగా ఆకట్టుకునే రీతిలో, స్ఫూర్తిదా యకంగా ఉన్న తెలం గాణ తల్లి విగ్రహం అందరినీ ఆకర్షించింది. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## నూతన డీసీసీ చీఫ్‌ను కలిసిన కాంగ్రెస్ నాయకుడు

**సూర్య బాన్సువాడరూరల్.**



కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ కొత్త అధ్యక్షుడిగా నియమితులైన ఏలే మల్లికార్జున్‌ను బాన్సువాడ యువ కాంగ్రెస్ నాయకుడు యం డి దావూద్ శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి అభినందిం చారు.నిజాంసాగర్ మండల కేం ద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాల యం లో జరిగిన ఈ కార్యక్రమంలో దావూద్, మల్లికార్జున్‌ను శాలువాతో సత్కరించారు.అనంతరం పార్టీ బలపరచడంపై ఇరువురునాయకులు చర్చించా రు.ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షుడు మల్లి కార్జున్ మాట్లాడుతూ, పార్టీ బలోపేతా నికి యువ నాయకుల పాత్ర ఎంతో ముఖ్యమని పేర్కొ న్నారు.శుభాకాంక్షలు తెలిపిన దావూద్‌కు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## విద్యార్థులు మానసిక ఒత్తిడిని జయించాలి

**సూర్య- బిక్కనూర్**



విద్యార్థులు మానసిక ఒత్తిడిని జయించాలని,జిల్లా మానసిక వైద్యా ధికారి రమణ చెప్పారు. మంగళ వారం మండలంలోని జంగంపల్లి కేజీబీవీ పాఠశాలలో విద్యార్థులకు మానసిక సమస్యలపై, మాదక ద్రవాల నియంత్రణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానసిక ఆరోగ్యం సమస్యలు,చికిత్స విధానాల పట్ల విద్యార్థులు అవగాహనతో ఉండాలని వివరించారు.విద్యార్థులకు టీనేజ్ వయస్సులో వచ్చే అవరోధాలను కూలంకుశంగా వివరించారు. అధిగమిం చడానికి మెళుకువలు వివరించారు. ప్రణాళిక బద్ధంగా విద్యార్థులు తమ చదువును కొనసాగించి ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకోవాలని విద్యార్థులకు సూచించారు. పరీక్షల్లో ఫెయిలయ్యామని , తక్కువ మార్కులు వచ్చాయని డిప్రెషన్ బారిన పడి ఒంటరితనానికి లోనై ఆత్మహత్య ప్రేరేపిత ఆలోచన లకు లోనవ్వద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ హరిప్రియ, జిల్లా సైకియాట్రిక్ సోషల్ వర్కర్ డా.రాహుల్, సూపర్ వైజర్ గంగమణి, ఆరోగ్య కార్యకర్త శ్రీలక్ష్మి,ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## వీరబాద్ర స్వామి వార్సికోత్సవం

**సూర్య మోపాల్**

మోపాల్ మండలంలోని మంచిప్పలో వీరభద్రస్వామి ఆలయ వర్షకోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. భక్తులు ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ వ్యవస్థాపకుడు మేర కామేశ్వర్ భక్తులకు అన్న దానం చేపట్టారు. కార్యక్రమంలో నవీన్, శ్రీనివాస్, సావిత్రి తదితరులు పాల్గొన్నారు

# మొదటి దశ పంచాయితీ ఎన్నికలకు సర్వం సిద్ధం ర్యాండమైజేషన్ పూర్తి

## - ఎన్నికల అధికారి కలెక్టర్ఆశీష్ సంఘ్వాన్, ఎన్నికల పరిశీలకుడు సత్యనారాయణ రెడ్డి

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లాలో మొదటి దశ గ్రామపంచాయతీ ఎన్నికలకు,మొదటి దశ పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ పూర్తి గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా మొదటి దశలో ఎన్నికలు జరిగే మండలాల పోలింగ్ సిబ్బంది తుది ర్యాండమైజేషన్ ప్రక్రియను మంగళవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ జనరల్ అబ్జర్వర్ సత్యనారాయణ రెడ్డి సమక్షంలో నిర్వహించారు. ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ ర్యాండమైజేషన్ జరిపించారు. 157 గ్రామ పంచాయతీలు , 1444 వార్డులలో ఎన్నికల గురించి అవసరమైన 1457 టీంలు ఎన్నికలు నిర్వహించాల్సి ఉన్న గ్రామ పంచాయతీలకు సంబంధించి ఒక్కో మండలం వారీగా ఆయా గ్రామ పంచాయతీల సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికల పోలింగ్ విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్ అధికారులు, ఓ.పీ.ఓలను ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మధుమోహన్,సిపిఓ డిపిఓ ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ అభ్యర్థి రాజమణి భారీ ర్యాలీ పాల్గొన్న ప్రజలు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లాలో స దా శివనగర్ మండలంలోని మంగళవారం రోజు కుప్రియాల్ గ్రామంలో సర్పంచ్ జంగం గారి రాజమణి వార్డ్ మెంబర్ల తో కలిసి కాంగ్రెస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ఎన్నికల ప్రచారం చివర రోజున ఉన్నందున పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అభ్యర్థులు రాజమణి వార్డు సభ్యులు లింగవ్వ తదితరులు పెద్ద ఎత్తున ఇంటి గడపగడపకు ప్రచారం నిర్వహించారు. అందులో భాగంగా వార్డ్ మెంబర్ అభ్యర్థులు గల్లీ గల్లీలో నేటితో మొదటి విడత ప్రచారానికి తెర పడిన ట్లే. సర్పంచ్ అభ్యర్థి రాజమణి తోపాటు వార్డు సభ్యులు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొని ర్యాలీ నిర్వహించారు ఈ ర్యాలీలో అభివాదం చేస్తూ గల్లి గల్లి తిరిగి ర్యాలీని సాయంత్రం లోపల ముగించారు. ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా స్థానిక పోలీసులు బందోబస్తు నిర్వహించారు. ఈ సందర్భంగా యువకులు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ప్రచారం ముగించారు.

## ఎన్నికల నిర్వహణపై శిక్షణ

**సూర్య మాక్లూర్**



గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా మండల కేంద్రంలో గల ఎస్ఆర్ ఫంక్షన్ హాల్లో ఎన్నికల నిర్వహణపై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా డీపీవో శ్రీనివాస్ రావు ఎన్నికల అధికారులకు ఎంఇఓ సత్యనారాయణ ఎన్నికలు ఏ విధంగా నిర్వ హిం చాలి, ఎన్నికల సామగ్రిపై వివరించారు.ఎన్నికల పోలింగ్ రోజు వ్యవహరించాల్సిన విధానాలను,ఎన్నికల పోలింగ్ ముగిసిన వెంటనే కౌంటింగ్ చేపట్టే అంశాలపై శిక్షణ ఇచ్చారు.పోలింగ్ సమయంలో ఎలాంటి తప్పులు దొర్లకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ఎంపిడిఓ బ్రహ్మానందం, తహసీల్దార్ ఆకుల శేఖర్,ఎంపీవో బాలమణి, రిసోర్స్ పర్సన్స్,మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## బీర్కూర్ తండా పంచాయతీ ఏకగ్రీవం

**సూర్య,బీర్కూర్**



బీర్కూరు మండలంలోని బీర్కూరు తాండ పంచాయతీ ఏకగ్రీవమైనట్టు ఎన్నికల అధికారులు తెలిపారు. ఈనెల 17న పోలింగ్ జరగనున్న నేపథ్యంలో సర్పంచ్ కు, వార్డు సభ్యులకు నామినేషన్ వేసిన అభ్యర్థులు ఉపసంహరణ చేసుకోవడంతో సర్పంచ్ పదవి ఏకగ్రీవమైనట్లు అధికారులు తెలిపారు. తండాలో 390 ఓట్లు ఉండగా 8 వార్డులు ఉన్నాయి. ఎస్టీ రిజర్వేషన్ కావడంతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కాత్రోత్ దేవి సింగ్ ఏకగ్రీవమయ్యారు. విద్యావంతుడైన తనకు సర్పంచ్ గా ఏకగ్రీవం చేసినటువంటి తండావాసులకు ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డికి, భాస్కర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశాడు. తండాలో నెలకొన్నటువంటి సమస్యలను పరిష్కరించడమే తన ముఖ్య ఉద్దేశమని, ఎల్లవేళలా గ్రామ అభివృద్ధికి పాటుపడతానని తండాలో ఎటువంటి సమస్యలు ఉన్న ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి ఆశీర్వాదాలతో అభివృద్ధి చేస్తానని ఆయన తెలిపారు.

## ఆర్వో, స్టేజ్ టు పిఓ అధికారులకు పంచాయతీ ఎన్నికల పై ప్రత్యేక అవగాహన

### -ఆర్డీవో పార్థసింహారెడ్డి - ఎన్నికల అధికారిని, తాహీరా బేగం

**సూర్య ఎల్లారెడ్డి**



ఆర్వో,స్టేజ్ టు పిఓ అధికారులకు పంచాయతీ ఎన్నికల పై మంగళవారం ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఎల్లారెడ్డి ఆర్డీవో పార్థసింహారెడ్డి పాల్గొన్నారు. ఎన్నికల అధికారి ఎంపీడీవో తాహిర బేగం ఆధ్వర్యంలో నిర్వహించిన రిటర్నింగ్ అధికారి స్టేజ్ టు ప్రెసిడింగ్ అధికారి,లకు ప్రత్యేక అవగాహన సదస్సు ను ఎల్లారెడ్డి మండలంలోని వికేవి ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు.పంచాయతీ ఎన్నికలపై ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు స్టేజ్ టు ప్రెసిడింగ్ అధికారులకు ప్రత్యేక అవగాహన సదస్సులో,ఆర్డీవో పార్థసింహారెడ్డి మాట్లాడుతూ, ఎన్నికల సరళి పై, ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ప్రత్యేక అవగాహన సదస్సులు, ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నెలకొల్పే విధంగా ఆర్వో , ప్రెసిడింగ్ అధికారులు,ప్రత్యేక శ్రద్ధ వహించి, ప్రశాంత మైన వాతావరణం లో పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని ఆర్డీవో అధికారులకు, ఆదేశించారు.అనంతరం,ఎంపీడీవో, ఎన్నికల అధికారి, తాహేరా,బేగం, మాట్లాడుతూ పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం ఎన్నికలు ప్రశాంతం గా నిర్వహించే విధంగా అధికారులు,ఆర్వో, స్టేజ్ 2 ప్రెసిడింగ్, అధికారులు చూడాలని ,ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి మండల విద్యాధికారి, లింగాపురం రాజులు, ట్రైనర్ లు శ్రీనివాస్, దేవేందర్ గౌడ్, ఎంపీఓ ప్రకాష్ తో పాటు ఎన్నికల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండల కేంద్రంలోని పట్టపగలే దొంగలు లూటీ చేశారు తాళం వేసిన ఇల్లే లక్ష్యంగా చేసుకొని దోపిడీకి పాల్పడ్డారు. వేల్పూర్ మండల కేంద్రానికి చెందిన మంగళ సుదర్శన్ కుటుంబం సోమవారం ఇంటికి తాళం వేసి కుటుంబ సభ్యులతో అంక్సాపూర్ జాతరకు వెళ్లి రాగా వచ్చేసరికి దొంగలు 8 తులాల బంగారం వెండి నగలు ఎత్తుకె ళ్లినట్లు తెలిపారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించి సీఐ కి ఫోన్ చేసి వివరాలు సేకరించి దొంగతనం చేసిన వారిని పట్టుకోవాలని వీరినగదు వీరికి ఇప్పించే ప్రయత్నం చేయాలని తెలిపారు.

## ముగిసిన సంత మల్లన్న జాతర ఉత్సవాలు

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండలం అంక్సాపూర్ గ్రామంలోని గత మూడు రోజులుగా అంగరంగ వైభవంగా జరుగుతున్న జాతర సంబరాలు మంగళవారం ముగిసాయి. ఇట్టి జాతరకు రాష్ట్రం నలుమూలన ఉండే కాకుండా రాజకీయ ప్రముఖులు నాయకులు అందరూ హాజరయ్యారు. అలాగే స్వామివారికి మొదటి రోజు నుండి చేయవలసిన కార్యక్రమాలు అన్నింటిని గ్రామ అభివృద్ధి కమిటీ వారు పూర్తి చేశారు. చివరి రోజు అయిన మంగళవారం స్వామివారికి గ్రామస్తులే కాకుండా రాష్ట్ర నలుమూలల నుండి వచ్చి నైవేద్యాలు సమర్పించడం అనేది గత 100 సంవత్సరాల ఆచారంగా కొనసాగుతుంది. ఈరోజు నైవేద్యాలు స్వామి వారికి సమర్పించి తమ మొక్కులను తీర్చుకున్నారు. స్వామివారికి రైతులు పండించిన పసుపు పంటను సమర్పించడం అనేది విశేషం. జాతరకు పోలీస్ శాఖ గట్టి బందోబస్తు ఏర్పాటు చేసింది ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాతరను పూర్తి చేసినట్లు గ్రామస్తులు తెలిపారు. ఇట్టి జాతరలో చిన్నలు పెద్దలు అందరూ ఎంతో సంతోషంగా ఉత్సాహంగా గడిపారు.

## కాంగ్రెస్ అభ్యర్థి గెలిస్తేనే అభివృద్ధి సాధ్యం

**సూర్య- బిక్కనూర్**



రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిందని, మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలంటే గ్రామాలలో కూడా కాంగ్రెస్ పార్టీ మద్దతుదారులు సర్పంచులుగా ఎన్నిక కావాలని, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రతినిధి మహమ్మద్ ఇలియాస్ చెప్పారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రేఖ సుదర్శన్ కు మద్దతుగా పట్టణంలో ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేఖను భారీ మెజార్టీతో గెలిపిస్తే పట్టణంలో మరిన్ని ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేపిస్తానని, అర్హులైన వారందరికీ పెన్షన్లు అందజేస్తామని, పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బాల్యాల రేఖ సుదర్శన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తాటిపాముల విజయ్ గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీరామ్ వెంకటేష్ నాయకులు ఉన్నారు

## పట్టణాన్ని అభివృద్ధి చేసిన వారికి ఓటు వెయ్యండి

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్ర గ్రామపంచాయతీ పరిధిలో అభివృద్ధి చేసిన వారిని గుర్తించి పట్టణ ప్రజలు పట్టం కట్టాలని, బిక్కనూర్ బిఆర్ఎస్ అభ్యర్థి తునికి ప్రత్యూష వేణు చెప్పారు. సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా చివరి రోజు మంగళవారం పట్టణంలో పార్టీ నాయకులతో కలసి భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యూష మాట్లాడుతూ గతంలో తన భర్త తునికి వేణు సర్పంచ్ గా ఎవ్వరూ చేయలేని అభివృద్ధిని చేశాడని, రోడ్ల వెడల్పు, సెంట్రల్ లైటింగ్ సిస్టం, తాగునీటి సమస్య లేకుండా కృషి చేశాడని, మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ సహకారంతో పట్టణంలో పెద్ద ఎత్తున సిసి రోడ్లను నిర్మించడం జరిగిందని, పట్టణంలో మిగిలిన అభివృద్ధిని పూర్తి చేయడానికి తనకు అవకాశం కల్పించాలని ఆమె ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు అందే మహేందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సువర్ణ ప్రభాకర్, మాజీ ఉపసర్పంచ్ బోడ నరేష్, పార్టీ సీనియర్ నాయకుడు బోండ్ల రామచంద్రం, బిఆర్ఎస్ పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు దేవర లక్ష్మి, పార్టీ సీనియర్ నాయకులు రవి, భాను ప్రసాద్, రాజిరెడ్డి, బసవయ్య పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు మహిళలు పాల్గొన్నారు

## ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీలకు వైద్య పరీక్షలు

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం అమ్మ ఒడి కార్యక్రమంలో భాగంగా గర్భిణీలకు వైద్య ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. అవసరమున్నవారికి రక్త పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి దివ్య మాట్లాడుతూ గర్భిణీలు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని, బలమైన పౌష్టికాహారాన్ని తీసుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తున్న అధికారి వెంకటరమణ, ల్యాబ్ టెక్నీషియన్ వనశ్రీ, ఆరోగ్య సూపర్వైజర్లు సువర్ణ, రాజమణి, హెల్త్ అసిస్టెంట్ సతీష్, ఆయా గ్రామాల ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## వినయ్ రెడ్డినీ కలిసిన కొత్తపల్లి సర్పంచ్

**సూర్య మాక్లూర్**



మాక్లూర్ మండలం కొత్తపల్లి గ్రామా సర్పంచ్ వేములపల్లి రత్నకుమారి ఆర్మూర్ నియోజకవర్గ ఇంఛార్జి ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డినీ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. గ్రామ సర్పంచిగా ఏకగ్రవం అయినందున వినయ్ కుమార్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.తమ గ్రామా అభివృద్ధికి నిధులు ఇవ్వాలని ఈ సందర్భంగా సర్పంచ్ వేములపల్లి రత్నకుమారి తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు వేములపల్లి శ్రీనివాస్,భరత్ కుమార్,విఠల్,తదితరులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా మొదటి విడత ఎన్నికలకు సంబంధించిన ఏర్పాట్లు పూర్తి చేయాలి

## -రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

2వ సాధారణ పంచాయతీ ఎన్నికలు- 2025 సందర్భంగా ఈ నెల 11వ తేదీన జరగనున్న మొదటి విడత సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి స్థాయిలో చేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి ఎన్నికల సంఘం కమిషన్ సభ్యులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, పోలీసు ఉన్నతాధికారులు, సాధారణ, వ్యయ పరిశీలకులు, జిల్లా పంచాయతీ అధికారులతో ఎన్నికల నిర్వహణ, పోలింగ్ ముందు రోజు, పోలింగ్ రోజు తీసుకోవలసిన చర్యలు, ఓట్ల లెక్కింపు, ఉప సర్పంచ్ ఎన్నిక, ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు, ఓటర్ల ప్రభావిత అంశాలను అరికట్టడంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మొదటి విడతలో రాష్ట్రంలోని 3 వేల 834





గ్రామపంచాయతీ సర్పంచ్, 27 వేల 628 వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని, ఇందు కొరకు 37 వేల 562 పోలింగ్ కేంద్రాలలో 56 లక్షల 19 వేల 430 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారని తెలిపారు. సర్పంచ్ స్థానానికి 12 వేల 960 మంది, వార్డు సభ్యుల స్థానానికి 65 వేల 455 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నారని తెలిపారు. పంచాయతీ ఎన్నికలను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు. పోలింగ్, కౌంటింగ్ సమయాలలో జాగ్రత్తలు వహించాలని, ఎన్నికల ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ , జిల్లా ఎస్పీ , సాధారణ పరిశీలకులు మాట్లాడుతూ జిల్లాలో మొదటి విడత గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు నిర్వహించడానికి పూర్తి ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. ఎన్నికలు నిర్వహించే అధికారులకు పోలింగ్, ఇతర పోలింగ్ అధికారులకు శిక్షణ అందించి పోస్టల్ బ్యాలెట్ వినియోగానికి కౌంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. సూక్ష్మ పరిశీలకులకు శిక్షణ అందించడం జరుగుతుం దని, ఓటర్ స్లిప్పుల పంపిణీ పూర్తి చేయడం జరిగిందని, పోలింగ్ కేంద్రాలలో సిబ్బందికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా మౌలిక వసతులు కల్పించడం జరిగిందని తెలిపారు. ఆయా మండల కేంద్రాలలో ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రంలో కౌంటర్లు ఏర్పాటు చేసి తగు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద బందోబస్తు, పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. పోలింగ్ ముగిసిన తర్వాత ఓట్ల లెక్కింపు, ఉప సర్పంచ్ ఎన్నిక సజావుగా జరిగేలా పర్యవేక్షించడం జరుగుతుం దని తెలిపారు. ఎన్నికల సాధారణ పరిశీలకులు మాట్లాడుతూ మొదటి విడత ఎన్నికలు ప్రశాం తంగా నిర్వహించేందుకు జిల్లాలో అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకుల ఇంటింట ప్రచారం

**సూర్య కామారెడ్డి టౌన్**



కామారెడ్డి మండలం చిన్నమల్లారెడ్డి లో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి నీలం లక్ష్మీ రాజు కు మద్దతు గా మంగళవారం కాంగ్రెస్ నాయకులు ఇంటింట ప్రచారం నిర్వహించారు. సర్పంచ్ గా నీలం లక్ష్మీ రాజు ను గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను వివరించారు.. కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థిని సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామం మరింతగా అభివృద్ధి చెందుతుందని వివరించారు. కార్యక్రమం లో డిసిసి లీగల్ సెల్ జిల్లా ప్రెసిడెంట్ దేవరాజ్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ గోనె శ్రీనివాస్, డిసిసి వైస్ ప్రెసిడెంట్ పంపరీ లక్ష్మణ్,జనరల్ సెక్రటరీ కిరణ్,మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మీ, రాజాగౌడ్, మాజీ సర్పంచ్ రామాగౌడ్, మాజీ కౌన్సిలర్ చాట్ల రాజేశ్వర్ పాల్గొన్నారు.

# నేను వస్తున్నా....! మీరు వస్తున్నారా...?

## -నువ్వు నేను కలిస్తేనే బతికి ఉన్నట్టు

**సూర్య కామారెడ్డి టౌన్**




నేను వస్తున్నా మీరు వస్తున్నా రా...? ఎక్కడున్నా వచ్చి నన్ను కలవచ్చు నన్ను టచ్ చేస్తే మీ జీవితం ధన్యమవుతుంది మీరు ఎక్కడున్నా రాగలరు నన్ను కలవండి..! నేను మిమ్మల్ని కలుస్తా ! నువ్వు నేను కలిస్తేనే ప్రజాస్వామ్యము నిలబడ్డట్టు ప్రజాస్వామ్యంలో నువ్వు నేను బతికినట్టు , నువ్వు వస్తేనే ఓటు పడ్డట్టు, నువ్వు నేను కలిస్తేనే ప్రజాస్వామ్యంలో ప్రజాస్వామ్యానికి ఓటు వేసినట్టు, నువ్వు బతికి ఉన్నట్టు, ఎక్కడున్నావ్ ? వస్తున్నావా .? ..నేను వస్తున్నా?

# పాఠశాలలో అర్హత లేని ప్రిన్సిపాల్

## - జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారికి ఫిర్యాదు
## - నేషనల్ కన్స్యూమర్ రైట్ కమిషన్ డిప్యూటీ చైర్మన్

**సూర్య ఇందూరు**



PROCEEDINGS OF THE DISTRICT EDUCATIONAL OFFICER, NIZAMABAD.
Present: Sri. P.Ashok.,M.Sc.,M.Ed.

Date: 01/12/2025

Rc.No.4192/B2/2025.

Sub:- School Education-Representation on appointment of Unqualified Principal and non-Compliance of staff qualification norms at Arabindho High School,Brindavan Colony,Dubba,Nizamabad- Certain Instructions Issued-Reg.

Ref:- Representation of National Consumer Rights Commission Tukuntla Vishal Deputy Chairman Lr.No:0112506Dt:28.11.2025.

************

The Mandal Education Officer(North) Nizamabad informed that, under reference cited, a representa[tion] has been received from Tukuntla Vishal Deputy Chairman, National Consumer Rights Commission Telanga[na] Were in he stated that, the management of Arabindho High School,Brindavan Colony,Dubba,Nizamabad as appointed Unqualified Principal namely Smt.Vujagiri Pavani and also Unqualified teaching staff and request[ed] to verify the qualifications of Principal and staff with actual Physical Presence of all above whether they ma[tch] the approved staff list and requested to take appropriate action against the school management.

Therefore, the Mandal Education Officer(North) Nizamabad is instructed to go through the representati[on] and Enquire and submit detailed report in the matter within (03) Days for taking further action in the matter.

The receipt of these proceedings should be acknowledged.

District Educational Officer,
Nizamabad.

To,
The mandal Education Officer(North) Nizamabad.
Copy to National Consumer Rights Commission Tukuntla Vishal Deputy Chairman

నిజామాబాద్ నగరంలోని ప్రైవేట్ పాఠశాల అయిన అరబిందో హైస్కూల్ లో విద్యాశాఖ కు సంబంధించిన నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వ నియమాలను పట్టించుకోకుండా పాఠశాల నిర్వహిస్తున్నారని జాతీయ వినియోగ దారుల ఫోరమ్ తెలంగాణ శాఖ డిప్యూటీ చైర్మన్ టీ.విశాల్ జిల్లా అధికారులకు లేఖ ద్వారా పిర్యాదు చేశారు.అర్హతలేని వ్యక్తిని పాఠశాల ప్రిన్సిపల్ గా నియమించినట్టూ తెలిపారు. ప్రిన్సిపల్ నియామక ప్రక్రియలో ప్రభుత్వ ప్రమాణాలు పాటించకుండా, అర్హతలు పూర్తిగా లేని పుజాగిరి పావని ని ప్రిన్సిపల్ గా నియమించారని జాతీయ వినియోగదారుల హక్కుల సంఘం దృష్టికి వచ్చిందన్నారు. ప్రిన్సిపల్ పదవి అనేది ఒక బాధ్యతాయుతమైన స్థానమని సంబంధిత విద్యార్హతలు, అనుభవం,నిర్వహణ సామర్థ్యాలు తప్పనిసరిగాఉండాలన్నారు. అయితే పాఠశాల నిర్వహణ పారదర్శకత లేకుండా నియామకం చేపట్టిందనే గాఢ అనుమానం ఉందన్నారు.ఈ నేపథ్యంలో జాతీయ వినియోగదారుల ఫోరమ్ తరపున జిల్లా విద్యాధికారి,జిల్లా కలెక్టర్ లకు అధికారిక నోటీసులు పంపించామన్నారు. పాఠశాలలో నియామక ప్రమాణాలు అర్హత పత్రాలు,నిర్వహణ విధానాలపై తక్షణ విచారణ చేపట్టాలని కోరామన్నారు.అవసరమైతే చట్టపరమైన చర్యలకు సిద్ధంగా ఉన్నామన్నారు.

# పట్టణ ప్రజలు మార్పు కోరుకుంటున్నారు

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్ర మేజర్ గ్రామపంచాయతీ ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, సర్పంచ్ అభ్యర్థి పెద్దబచ్చగారి మైత్రేయి శ్రీధర్ రెడ్డి చెప్పారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా చివరి రోజు మంగళవారం మహిళలతో కలిసి పట్టణంలో ముమ్మరంగా ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉన్నత విద్యను అభ్యసించిన తాను పట్టణ అభివృద్ధి కోసం సర్పంచ్ అభ్యర్థిగా బరిలో ఉన్నానని, పట్టణంలో మౌలిక వసతుల కల్పనకు, విద్య, వైద్యం ప్రతి ఒక్కరికి అందించేందుకు, నిరుద్యోగులకు శివారు ప్రాంతంలో ఉన్న పరిశ్రమలలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని, తన పిల్లల లాగే పట్టణ విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చదివిపించి ఉన్నతులుగా తీర్చిదిద్దుతానని ఆమె చెప్పారు.తన పట్ల అభిమానం చూపిస్తున్న ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. సర్పంచ్ ఎన్నికల్లో తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# ముగిసిన ఉపసంహరణ గడువు తగ్గేది లే అంటున్న అభ్యర్థులు

## - గుర్తుల కేటాయింపు

**సూర్య వేల్పూర్**



స్థానిక ఎన్నికల్లో సర్పంచ్ వార్డ్ మెంబర్ ల స్థానాలకు నామినేషన్లు వేసిన అభ్యర్థులు కొంతమంది ఉపసంహరించుకోగా మరి కొంత మంది అభ్యర్థులు పోటీకి సై అంటూ సవాల్ విసురుకున్నారు. ఉపసంహరణ గడువు ముగియడంతో అభ్యర్థులకు గుర్తులను కేటాయించారు. గ్రామంలోని ఇంటింటికి వెళ్తూ ప్రచారం చేస్తూ మీ యొక్క ఓటును మాకు వేయాలని వేడుకుంటున్నారు .అభ్యర్థులకు గ్రామంలోని ఒక్కోవాడలో ఒక్కో వింత అనుభవం ఎదురవుతుంది. ప్రతి గ్రామంలోని సమస్యలు ఉండడంతో తమ సమస్యను పరిష్కరించిన వారికే ఓట్లు వేస్తామని అభ్యర్థుల నుండి ఒక మాట తీసుకుంటున్నారు. మురికి కాలువలు ,ఇందిరమ్మ గృహాలు, వీధిలైట్లు, తదితర పరిశుభ్ర కార్యక్రమాలు చేయాలని అభ్యర్థులపై సమస్యల బండను ప్రజలు ఎత్తారు. అయితే కొంతమంది అభ్యర్థులు ప్రజలు అడగకు ఒడానే అభివృద్ధి కార్యక్రమాలు చేస్తామని లేనియెడల తమను గద్దెధించవచ్చు అని బల్లగుద్ది చెప్తున్నారు. ఇంకా ఓట్ల సమయానికి ఏడు రోజులు మాత్రమే సమయం ఉంది. ప్రచారానికి సమయభావం తక్కువ ఉండటం వల్ల బంధువులను కూడా పిలుచుకొని తమ అభ్యర్థికి వేయాలని వేడుకుం టున్నారు. గ్రామాల్లోని సమస్యలు ఇప్పుడు ఎన్నిక అయిన సర్పంచులకు స్వాగతం పలుకుతున్నట్లుగా ఉన్నాయి. రెండు సంవత్సరాల క్రితం పాత సర్పంచులు గద్దె దిగి పోవడంతో అప్పటినుండి ఇన్చార్జిల అధికారుల పాలన కొనసాగింది. కానీ ఇన్చార్జిల పాలనలో పారిశుద్ధ్య కార్యక్రమాలు నీటి సరఫరాకు చాలా వరకు అంతరాయలు ఏర్పడ్డాయి. మరి ఇప్పుడు వస్తున్న సర్పంచ్లు జనాలకు ఇచ్చిన మాట నెరవేరుస్తారా లేక నీటి మూటలు అయితాయా అనేది ఇంకా ఏడు రోజులు గడిస్తే తెలిసిపోతుందనేది జగమెరిగిన వాస్తవం.

# తేలిన లెక్క మిగిలిన పోరు

**సూర్య.బీర్కూర్**




మూడో విడత ఎన్నికలను పురస్కరించుకొని మంగళవారం ఎన్నికల అభ్యర్థులకు గుర్తుల ను కేటాయించారు. ఈనెల 17వ తారీకున జరిగే మూడవ దశ ఎన్నికలకు అన్ని ఏర్పా ట్లు పూర్తి చేసినట్టు మండల పంచాయతీ అధికారి శ్రీనిధి తెలిపారు. మం డల వ్యాప్తంగా 13 పంచాయతీ సర్పంచులకు గాను 37 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారని 105 వార్డు సభ్యులకు 224 అభ్యర్థులు పోటీలో ఉన్నారని తెలియజేశారు.

# కాజీపల్లి కాలభైరవ స్వామి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజి జడ్పీటీసీ ల ఫోరం

## - రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉమ్మన్నగారి మనోహర్ రెడ్డి

**సూర్య ఎల్లారెడ్డి**



మెదక్ జిల్లా లోని కాజిపల్లి గ్రామంలోని కాలభైరవ స్వామి దేవస్థానాన్ని మంగళవారం మాజి రాష్ట్ర జడ్పీటీసీ ల ఫోరం ప్రధాన కార్యదర్శి ఉమ్మన్నగారి మనోహర్ రెడ్డి దర్శించుకొని వేద బ్రాహ్మణుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారి ఆయనకు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ సందర్భంగా ఉమ్మన్న గారి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగా రాష్ట్ర సబ్బండా ప్రజలు స్వామివారి ఆశీస్సులతో సుఖసంతోషాలతో ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని భగవంతుడిని ప్రార్థించినట్టు తెలిపారు.ప్రజల క్షేమం కోసం స్వామివారి ఆశీర్వాదాలు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు.

# FST టీం వాహనాల తనిఖీలు పట్టుబడ్డ మద్యం

**సూర్య ఎల్లారెడ్డి**



మల్లయ్యపల్లి గేటు వద్ద FST టీం వాహనాలు తనిఖీ చేస్తుండగా పాపన్న పేట్ మండలం పాత లింగయ్య పల్లి గ్రామానికి చెందిన చింతకాయల రమేష్ అనే వ్యక్తి తన ప్యాసింజర్ ఆటోలో మద్యం తీసుకుపోతు ఒడగా మూడు కాటన్ల మద్యం (25 లీటర్లు విలువ 28000/-)పట్టుకొని సీజ్ చేసి అట్టి ఆటో మరియు మద్యమును ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్ లో అప్పగించి దరఖాస్తు ఇవ్వగా ఎల్లారెడ్డి పోలీసులు కేసు నమోదు చేయడమైనది.

# మొదటి విడత ప్రచారాల ఘట్టం ముగింపు

**సూర్య రెంజల్**

మండలంలో మొదటి విడత నామినేషన్ల ఘట్టం ముగింపు జరిగింది. మంగళ వారంతో రెంజల్ మండలంలోని 17 గ్రామపంచాయతీలో మొదటి విడతలో భాగంగా నామినేషన్ల పూర్తి తర్వాత బరిలో నిలిచిన అభ్యర్థులు ప్రచారాలను పోటాపోటీగా గ్రామాలలో నిర్వహించారు. గురువారం జరగబోయే ఎన్నికల దృష్ట్యా అధికారులు పోలింగ్ కేంద్రాల వద్ద పూర్తి స్థాయిలో ఏర్పాట్లను చేపట్టారు. ఎటువంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాట్లను చేపట్టారు.

# శాంతియుత వాతావరణం లో ఎన్నికల నిర్వహణ లక్ష్యం ప్రత్యేక పోలీసు భారీ బందోబస్తు ఏర్పాట్లు పూర్తి శాంతి భద్రతకే ప్రాధాన్యం

- ప్రజలు అభ్యర్థులు నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి
- ఎన్నికల నేపథ్యంలో పోలింగ్కు 44 గంటల ముందు నుండే సైలెంట్ పీరియడ్ అమలు
- ఎన్నికలు పూర్తయ్యే వరకు పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు
- జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర




**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తిగా శాంతియుతంగా పారదర్శకంగా నిర్వహించేందుకే పోలీసులు భద్రతా చర్యలను కట్టుదిట్టం చేస్తూ పోలీస్ శాఖ అన్ని విధాల భారీ బందోబస్తు చర్యలు తీసుకుంటుందని జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర తెలిపారు. కామారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన వెల్లడించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ మొత్తం జిల్లాలో రెండు అంతరాష్ట్ర చెక్పోస్టులు మూడు అంతర్ జిల్లా చెక్పోస్టులు 25 ఎఫ్ ఎస్ టి 5 ఎస్ ఎస్ టి బృందాల ద్వారా నిరంతరం వాహన తనిఖీలు జరుగుతున్నాయని తెలిపారు పోలింగ్ కేంద్రాల వద్ద భారీ బందోబస్తు తో పాటు అదనంగా మొదటి విడతలో 54 రూటు మొబైల్స్ టీమ్స్ 10 స్ట్రైకింగ్ ఫోర్స్ టీమ్స్ మూడు స్పెషల్ ట్రైనింగ్ ఫోర్స్ టీమ్స్ రెండో విడతలో36 స్పెషల్ ట్రాకింగ్ ఫోర్స్ స్పెషల్ ట్రాకింగ్ ఫోర్స్ 7 స్ట్రైకింగ్ ఫోర్స్ మూడు స్పెషల్ ట్రైనింగ్ ఫోర్స్ మూడో విడతలో 37 రూటు మొబైల్స్ 8 ట్రాకింగ్ ఫోర్స్ మూడు స్పెషల్స్ ట్రైనింగ్ ఫోర్స్ ల ద్వారా పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు మొత్తం జిల్లాలో 33 క్రిటికల్ 33 సెన్సిటివ్ పోలింగ్ కేంద్రాలు ఉండగా అందులో ప్రత్యేక బందోబస్తు చర్యలు తీసుకోబడ్డది. మద్యం ప్రలోభాలపై ప్రత్యేక దృష్టితో 50 కేసుల మద్యం 536.77 లీటర్లు చిట్ట విరుద్ధ బహుమతులుగా గుర్తించిన 41 ఇత్తడి బిందెలు స్వాధీనం చేసుకున్నాము ఇప్పటివరకు 100 బైండోవర్ కేసుల్లో ఒక వంద 95 మందిపై చక్రవర్తన కోరుతూ చర్యలు తీసుకోబడ్డాయి. డ్రై డే సందర్భంగా ఫస్ట్ ఫేస్ నకు డిసెంబర్ 9 2025 సాయంత్రం ఐదు గంటల నుండి డిసెంబర్ 11 2025 ఎన్నికలు ఫలితాలు ప్రకటించే వరకు సెకండ్ ఫేస్ నకు డిసెంబర్ 12 2025 సాయంత్రం 5 గంటల నుండి డిసెంబర్ 14 2025 ఎన్నికల ఫలితాలు ప్రకటించే వరకు, మూడో విడత ఎన్నికలకు డిసెంబర్ 15 సాయంత్రం 5 గంటల నుండి డిసెంబర్ 17 ఎన్నికల ఫలితాలు ప్రకటించే వరకు జిల్లాలో మద్యం విక్రయం రవాణా సరఫరా పూర్తిగా నిర్దే నిషేధించబడింది. పోలింగ్ బూతులలో మొబైల్ ఫోన్లో ఎలక్ట్రానిక్ పరికరాలు ఇంకు వంటి వస్తువులను తీసుకు వెళ్ళరాదని ఆయన తెలిపారు. ఎన్నికల ప్రక్రియ ప్రభావితం చేయకుండా ఉండేందుకు ఒక వంద 163 బి ఎన్ ఎస్ ఎస్ సెక్షన్144 అమల్లో ఉంటుందని నలుగురికి మించి గుంపులుగా ఉండడం నిషేధించబడిందని రాత్రివేళ గుంపులుగా తిరగడం మద్యం సేవించి గొడవలకు దిగడం ఓటర్ల పై ఒత్తిడి చేయడం డబ్బు లేదా బహుమతులతో ప్రలోభ పెట్టడం అనేవి తీవ్రంగా పరిగణించి కఠిన చర్యలు తీసుకోబడతాయని తెలిపారు. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు అసత్య వార్తలు వదంతులు వ్యాప్తి చేసే వారిపై ప్రత్యేక నిగా పెట్టబడింది సోషల్ మీడియా దుర్వినియోగం ద్వారా ఎన్నికల ప్రక్రియను ప్రభావితం చేసే ప్రయత్నాలు జరిగితే సంబంధిత వ్యక్తులపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర తెలిపారు. ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రతి ఓటరు ఎలాంటి ప్రలోభాలు లేకుండా తమ ఓటు హక్కును స్వేచ్ఛాయిత వాతావరణంలో వినియోగించుకోవాలని ఎస్పి సూచించారు. ఎన్నికల సమయంలో ఏదైనా సమస్య ఎదురైతే వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని శాంతి భద్రతల పరిరక్షణ కోసం పోలీసులు 24 గంటల ప్రభుత్వంగా ఉంటారని జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర తెలిపారు.

## శాంతి భద్రతల పరిరక్షణకై పోలీసుల భారీ ఫ్లాగ్ మార్చ్

**సూర్య, వీణవంక**




ఎన్నికల నేపథ్యంలో ప్రజల్లో విశ్వాసం పెంపొందించేందుకు, శాంతి భద్రతలను కాపాడేందుకు హుజురాబాద్ సబ్ డివిజన్ పోలీసులు వీణవంక మండలంలో భారీ ఫ్లాగ్ మార్చ్ (బల ప్రదర్శన) నిర్వహించారు. మంగళ వారం వీణవంక మండల పరిధిలోని చల్లూరు, రెడ్డిపల్లి, వీణవంక గ్రామాల్లో ఈ రూట్ మార్చ్ జరిగింది. ?హుజురాబాద్ ఏసీపీ మాధవి, జమ్మికుంట రూరల్ సీఐ లక్ష్మి నారాయణ, వీణవంక ఎస్ఐ ఆవుల తిరుపతి ల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ ఫ్లాగ్ మార్చ్లో సబ్ డివిజన్ పోలీస్ అధికారులు, జమ్మికుంట టౌన్ సీఐ రామకృష్ణ, హుజురాబాద్ టౌన్ సీఐ కరుణాకర్, హుజురాబాద్ రూరల్ సీఐ పులి వెంకట్, కేశవపట్నం ఎస్ఐ శేఖర్ రెడ్డి, సైదాపూర్ ఎస్ఐ తిరుపతి, ఇల్లందుకుంట ఎస్ఐ క్రాంతి, జమ్మికుంట ఎస్ఐ నాగరాజు లు పాల్గొన్నారు. వీరితో పాటు 60 మంది పోలీస్ సిబ్బంది, 17 మంది ఎస్ఏటీ సిబ్బంది బలప్రదర్శనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ గ్రామాల్లో పోలీసుల 'రూట్ డామినేషన్' (ప్రాంతంపై ఆధిపత్యం), బలప్రదర్శన ద్వారా ప్రజల్లో భద్రతా భావాన్ని పెంపొందించడం, అసాంఘిక శక్తులకు గట్టి హెచ్చరిక పంపడం ఈ కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఎన్నికల సమయంలో చట్ట వ్యతిరేక చర్యలు, బెదిరింపులు, ఏవైనా అనుచిత సంఘటనలు గమనించినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు సూచించారు.

## ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

**సూర్య, వీణవంక**



4 కోట్ల తెలంగాణ ప్రజల ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను నెరవేర్చిన తెలంగాణ తల్లి, ఏఐసిసి మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా వీణవంక మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎక్కటి రఘుపాల్ రెడ్డి, మాజీ అధ్యక్షులు ఎండి. సాహెబ్ హుస్సేన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతో మంది తెలంగాణ అమరవీరుల త్యాగాలను గుర్తించి, విద్యార్థుల ఆత్మబలిదానాన్ని చూసి చలించిపోయినటువంటి తెలంగాణ తల్లి సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇవ్వడం జరిగిందని వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ లు మాదాసు సునీల్, ఎండి. రషీద్, మాజీ సర్పంచ్ లు మ్యాక వీరయ్య, చిన్నాల ఐలయ్య, నాయకులు ఈదునూరి పైడి కుమార్, కంకణాల జగదీశ్వర్ రెడ్డి, అడిగోప్పుల సంపత్, గ్రామ అధ్యక్షులు ఒరేం శ్రీనివాస్, బండారి లక్ష్మణ్, కట్కూరి ఉపేందర్ రెడ్డి, గాజుల శ్రీనివాస్, మోటం శ్రీనివాస్, ఎండి. రజాక్, ఆవాల రామకృష్ణ, ఒరేం అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల్లో నిబంధనలు పక్కాగా పాటించాలి

**-ఆర్డీవో పార్థసింహ రెడ్డి**

**సూర్య,లింగంపేట్**




పోలింగ్ కేంద్రాల్లో నిబంధనలు పక్కాగా పాటించాలని ఎల్లారెడీ ఆర్డీవో పార్థసింహ రెడ్డి ప్రొసిడింగ్, సహాయ ప్రొసిడింగ్ అధికారులకు సూచించారు.ఆయన మంగళవారం లింగంపేట్ మండలంలోని లింగంపల్లి పరిదిలోని ఫంక్షన్ హాల్లో రెండవ విడుత గ్రామ పంచాయతీ ఎన్నికల శిక్షణ కార్యక్రమానికి హాజరై మాట్లాడారు ఎన్నికల సమయంలో ప్రతి అధికారి బాధ్యతయుతంగా పనిచేయాలన్నారు.ప్రొసిడింగ్ అధికారులు పోలింగ్ ప్రక్రియ సమగ్రంగా పర్యవేక్షించి ఎలాంటి లోపాలకు తావివ్వకుండా పోలింగ్ సమర్థవంతంగా అమలయ్యే విదంగా చర్యలు తీసుకోవాలన్నారు.అనుమతి ఉన్నవారిని మాత్రమే పోలింగ్ కేంద్రాల్లోకి వెళ్లేందుకు అనుమతించాలన్నారు.పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ సమయంలో ఏవైన అడ్డంకులు,సమస్యలు ఎదురైతే వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం అందించాలన్నారు.పోలింగ్ ఈ నెల 14 న ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటవరకు నిర్వహిచ్చాలన్నారు.శిక్షణలో నేర్చుకున్న ప్రతి అంశాన్ని పోలింగ్ రోజు అమలు అయ్యేవిదంగా చూడాలన్నారు.ప్రొసిడింగ్, సహాయ ప్రొసిడింగ్ అధికారులు సమయ పాలన పాటిస్తూ నిర్దేశించిన సమయాన్నికి పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలన్నారు.ఈ శిక్షణ కార్యక్రమంలో ఎంపీడీవో నరేష్,తహసీలదార్ సురేష్, శిక్షకుడు వహీద్ సిద్ధికి,ప్రొసిడింగ్,సహాయ ప్రొసిడింగ్ అధికారులు పాల్గొన్నారు.

## బీజేపీ తోనేఅభివృద్ధి సాధ్యం

**సూర్య కోరుట్ల రూరల్**



భారతీయ జనతా పార్టీ కోరుట్ల పట్టణ శాఖ వారి తరుపున బీజేపీ బలపరిచిన వెంకటాపూర్ సర్పంచ్ అభ్యర్థి సంకు నరేందర్ మరియు చిన్న మెటీపల్లి సర్పంచ్ అభ్యర్థి పంచిరి విజయ్ ని సర్పంచ్ గా గెలిపించాలని ఇంటి ఇంటికి తిరిగి ప్రచారం నిర్వహించిన జిల్లా నాయకులు సూదవేని మహేష్, మున్సిపల్ తాజా మాజీ కౌన్సిలర్ మడవేని నరేష్, పట్టణ ప్రధాన కార్యదర్శులు చెట్లపెల్లి సాగర్, ఎర్ర రాజేందర్, ఓం ప్రకాష్, బీజేవైఎం నాయకులు ధమ్మా సంతోష్, రగంశెట్టి సాయి కృష్ణ, కంఠం శ్రీనివాస్, తైదల ప్రశాంత్ ప్రేమ సాగర్ మరియు గ్రామాల యువకులు ప్రజలు పాల్గొన్నారు.

## కలెక్టర్, అబ్జర్వర్ సమక్షంలో పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్

**సూర్య నిజామాబాద్,జిల్లా ప్రతినిధి**



గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా మొదటి దశలో ఎన్నికలు జరిగే మండలాల పోలింగ్ సిబ్బంది తుది ర్యాండమైజేషన్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి, జనరల్ అబ్జర్వర్ శ్యాంప్రసాద్ లాల్ సమక్షంలో మంగలవారం నిర్వహించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ఎన్.ఐ.సీ హాల్ లో ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ ర్యాండమైజేషన్ జరిపించారు. ఈ ప్రక్రియను కలెక్టర్, అబ్జర్వర్ నిశితంగా పరిశీలించారు. ఏకగ్రీవం అయిన వాటిని మినహాయిస్తూ, ఎన్నికలు నిర్వహించాల్సి ఉన్న మిగిలిన గ్రామ పంచాయతీలకు సంబంధించి ఒక్కో మండలం వారీగా ఆయా గ్రామ పంచాయతీల సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికల పోలింగ్ విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్ అధికారులు, ఓ.పీ.ఓలను ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు.

## నెట్, సెట్ పరీక్షల కోసం అవసరమైతే పీజీ పరీక్షలు వాయిదా

**సూర్య కరీంనగర్**

శాతవాహన విశ్వవిద్యాలయంలో విద్యార్థులతో ఉపకులపతి ఆచార్య ఉమేష్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు తీసుకొచ్చిన డిమాండ్లలో ప్రధానంగా నెట్, సెట్ పరీక్షలకు సన్నద్ధం అవుతున్నామని అప్పుడే పీజీ పరీక్షలు కూడా ఉన్నాయని అందువలన పరీక్షలను రద్దు చేయాలని ప్రతిపాదించగా ఉపకులపతి, రిజిస్ట్రార్ ఆచార్య జాస్తి రవికుమార్, పరీక్షల నియంత్రణ అధికారి సురేష్ కుమార్, ప్రిన్సిపల్స్ తో కలిసి చర్చించి నెట్, సెట్ పరీక్షలు ఉన్న రోజు పీజీ పరీక్షలను వాయిదా వేసి సంక్రాంతి సెలవుల తర్వాత వాటిని నిర్వహిస్తామని తెలియజేశారు. అధ్యాపకులు విద్యార్థులు, విశ్వవిద్యాలయ అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.



## సింగరేణి ఏరియా ఆసుపత్రి తనిఖీ

**సూర్య-గోదావరిఖని:**




సింగరేణి 56వ వార్షిక రక్షణ పక్షోత్సవాల సందర్భంగా మంగళ వారం ఇక్కడి సింగరేణి ఏరియా ఆసుపత్రిని తనిఖీ బృందం కన్వీనర్ డాక్టర్ పి.రమేష్ బాబు, ఇతర సభ్యులు సందర్శించారు. ఈ కార్యక్రమానికి రామగుండం ఏరియా-1 జనరల్ మేనేజర్ డి.లలిత్ కుమార్, ఎస్ఓటు జిఎం చంద్రశేఖర్, ఏరియా ఇంజనీర్ రామ్మోహన్ రావు, ఏరియ రక్షణ అధికారి సాయి ప్రసాద్, తనికీ బృదం డాక్టర్ శేషగిరిరావు, కమిటి సభ్యులు హరి శంకర్ డిజియం, ఏరియా హాస్పిటల్ ఎసిఎంఓ డాక్టర్ బి.అంబికా, డివైఏసిఎంవో ప్రసన్నకుమార్, డాక్టర్ మద్దిలేటి, డాక్టర్ అరవింద్ పాల్గొన్నారు. అనంతరం ఏరియా హాస్పిటల్ లోని పి.ఎం.ఇ సెక్షన్ నందు ఉద్యోగుల రికార్డులను తనిఖీ బృందం పరిశీలించారు. ఈ సందర్భంగా ఉత్తమ సేవాలు ప్రతిభ కనబరచిన వారికి ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ సందర్బంగా తనిఖీ బృందం కన్వీనర్ డాక్టర్ పి.రమేష్ బాబు మాట్లాడుతూ ఉద్యోగి ఆరోగ్యంగా ఉంటేనే సంస్థ అభివృద్ధి చెందుతుందని, అందుకు వైద్య బృందం చేస్తున్న సేవలు ఎంతో బాగున్నాయని అన్నారు. గతంలో భూగర్భ గనులలో ఎంతో పని ఒత్తిడికి గురి అయిన సందర్బంగా వివిధ వ్యసనాలకు అలవాటు పడేవారని ఇపుడు మిషన్ మైనింగ్ ద్వారా తేలిక పాటి పనుల వలన కుడా కొందరు విధులకు గైర్హాజరు కావడం జరుగుతుందని, వారికి ప్రత్యేక కౌన్సిలింగ్ నిర్వహించి వారిని ఆరోగ్యవంతులుగా తీర్చుదిద్దుటకు డాక్టర్ లు, మెడికల్ సిబ్బంది బాధ్యత తీసుకోవాలని అన్నారు.